# దళితులపై కుల వివక్షత ఆగేది ఎప్పుడు?

బోడుప్పల్లో 371వ వారం డాక్టర్
బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
కీ,, శే,,ఈతకోట గోపాలకృష్ణ 2వ వర్ధంతి
షామీర్పేటలో శ్రీరామనవమి ఉత్సవాల్లో దళితులకు అవమానం
దళితులను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి
అంబేద్కర్ ఆశయ సాధన సంఘం
రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య





**బోడుప్పల్, మార్చి 29 (పద్మక్రాంతి):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 371వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం అంబేద్కర్ ఆశ సాధన సంఘం సభ్యులు కీర్తిశేషులు ఈతకోట గోపాలకృష్ణ 2వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు ఈతకోట గోపాలకృష్ణ అంబేద్కర్ సిద్ధాంతాల కోసం, ఆశయ సాధన సంఘం కోసం ఆయనచేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా కుల వివక్ష కోరలు చాచుతుందని, అగ్రకుల నేతలు కొందరు దళితులను చేస్తూ ఆలయ ప్రవేశం లేకుండా అవమాన పరుస్తున్నారని శ్రీరామనవ ఉత్సవాల సందర్భంగా శామీర్పేట్ మండలం ఆదాష్ పల్లెలో దళితులను శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొనకుండా దేవుడిపై తలంబ్రాలు వేయలేదని ఇలాంటి ఘటనలు నిత్యం తరచుగా జరుగుతున్నాయని, అలాంటి వ్యక్తుల పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, కాంగ్రెస్ యువ నాయకుడు మందుల సూర్య కిరణ్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటుకల రవీందర్,గరుగుల యాకయ్య, సగ్గు నరసింహ, బండారి సాయి, జోగు రమేష్, జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి.

డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, మార్చ్ 29, (పద్మక్రాంతి ప్రతినిధి ):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమరం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పిలుపు నిచ్చారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఇంద్రవెల్లి మండల సభ్యులతో కలసి జయంతికి సంబంధించిన వాల్ పోస్టర్లను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడారు సబ్బండ వర్గాల హక్కులకై జీవితాంతం పోరాడిన మహానేత అంబేద్కర్ అని అన్నారు. ఏప్రిల్ 14న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున తరలి రావాలన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ మార్గాన్ని అనుసరించి, వారు చూపిన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే జితేందర్,గౌరవ అధ్యక్షుడు కాంబ్లే మనోజ్, ప్రధాన కార్యదర్శి కాంబ్లే మారుతి,కోశాధికారి కాంబ్లే ఉత్తం, రత్న సాన్వీ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఉపారపు సత్యరాజ్, హెల్ప్ వీల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంబ్లే ఆతీశ్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం,అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ సభ్యులు వాగ్మారే శుద్ధోదన్, గిల్చే నారాయణ, గాయక్వాడ్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మారుగూడా గ్రామ పరిధిలో 8 గంజాయి మొక్కలు స్వాధీనం.

సిర్పూర్ (యు) ఎస్ఐ రామకృష్ణ.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, మార్చ్ 29,(పద్మక్రాంతి ప్రతినిధి):** శనివారం సాయంత్రం , సిర్పూర్ (యూ) సబ్ ఇన్స్పెక్టర్ డి. రామకృష్ణ ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారంపై చర్యలు చేపట్టారు. సమాచారం ప్రకారం మారుగూడ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమిలో కోవా అర్జున్ అనే వ్యక్తి అక్రమంగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు తెలిసి, సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించి, చట్టపరమైన విధానాలను అనుసరించి రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను పంచులుగా తీసుకొని దాడి చేశారు. పోలీస్ బృందం సంఘటన స్థలానికి చేరుకోగా అనుమానాస్పదంగా ప్రవర్తించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, అతను కోవా అర్జున్ (వయస్సు 37 సంవత్సరాలు), నివాసం మారుగూడ గ్రామం అని తెలిపాడు. విచారణలో అతను తన వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలను సాగు చేసినట్లు ఒప్పుకున్నాడు. తదుపరి, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో భూమిని పరిశీలించగా మొత్తం 08 గంజాయి మొక్కలు (సుమారు 2 నుండి 3 అడుగుల ఎత్తు) గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి మొక్కల విలువ సుమారు రూ. 80,000/- గా అంచనా వేశారు. ఈ మొక్కలను పంచుల సమక్షంలో సీజ్ చేసి, కేసు వస్తువుగా (మీా-1) నమోదు చేశారు. ఆ వ్యక్తి ని అదుపులోకి తీసుకొని, అతనిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ కొనసాగుతోంది అని తెలిపారు.



# భూమిహక్కు" సభను జయప్రదం చేయండి

తెలంగాణ అసైన్డ్ భూ యజమానులకు
పిలుపునిచ్చిన బుగ్గ మైసయ్య
బోడుప్పల్లో భూమి హక్కు సభ పోస్టర్
ఆవిష్కరించిన నత్తి మైసయ్య






**బోడుప్పల్, మార్చ్ 29 (పద్మక్రాంతి):** తెలంగాణ రాష్ట్రంలోని అసైన్డ్ భూములు గల దళిత రైతులకు యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భూ రక్షణ సమితి, మాదిగ హక్కుల దండోరా సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 30 సోమవారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ ఆవరణంలో మధ్యాహ్నం 1గంటకు "భూమి హక్కు సభ " నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బోడుప్పల్లో నత్తి మైసూర్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య మాట్లాడుతూ ప్రభుత్వ అవసరాల కోసం అసైన్డ్ భూములను లాక్కోవడం మానుకోవాలని, భూపట్టాదారులతో సమానమైన హక్కులను అసైన్డ్ భూములు గల దళిత రైతులకు ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని, పేద దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములకు నేటి కాంగ్రెస్ ప్రభుత్వమే హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అసైన్డ్ భూ యజమానులు హైదరాబాదులో జరిగే సభలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుగ్గ మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నెత్తి మైసయ్య, కాంగ్రెస్ యువ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటుకల రవీందర్, గరుగుల యాకయ్య, సగ్గు నరసింహ, బండారి సాయి, జోగు రమేష్, జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపును వినియోగించుకోవాలి.

మండల వైద్యాధికారి డాక్టర్ ఎం.పావని

**యాదాద్రి భువనగిరి, మార్చి 29 ( పద్మక్రాంతి) :** 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో బాగంగా యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు జరుగనున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పావని కోరారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, దంత వైద్యుడు, కంటి వైద్యుడు (ఆప్తల్మాలజిస్ట్), శిశు వైద్యుడు (పిడియాట్రిషన్), ఆర్థోపెడిక్ నిపుణుడు అందుబాటులో ఉంటారన ఆధార్ కార్డు జిరాక్స్ , ఫోన్ నంబర్ తో వచ్చి ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకొని ఉచిత వైద్య సేవలను పొందాలని సూచించారు.




## అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేష్



**యాదాద్రి భువనగిరి, మార్చి 29 :** ప్రభుత్వ అనుమతులు పొందకుండా ప్రజలకు వైద్యం చేస్తున్న ప్రయివేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేష్ అన్నారు.శనివారం రాజపేట మండలం కుర్రారం, సింగారం, రాజపేట పట్టణంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజపేట మండల కేంద్రంలో పదికి పైగా ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రజలకు వైద్యం చేస్తూ అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆసుపత్రులకు ఉండవలసిన కనీస వసతులు కల్పించకుండా హాస్పటల్ బోర్డులు కూడా లేవని అన్నారు. ఆర్.ఎం.పిలు, పీఎంపీ లుగా తప్పుడు సర్టిఫికెట్లతో బెడ్లు, ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేసి కార్పొరేట్ తరహా వైద్యం అందిస్తున్నారని తెలిపారు.మారుమూల మండలం అయిన రాజాపేటలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రయివేటు ఆసుపత్రులను తనిఖీలు చేయడం మరచి మూమూళ్లు వచ్చేటట్లు బాటలు వేసుకున్నారని ఆరోపించారు.అంతేకాకుండా సాధారణ ప్రసవాలు చేయకుండా కాన్పు చేయడానికి ఆపరేషన్లు, నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోందని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా, నిబంధనలు పాటించకుండా చికిత్స అందజేస్తున్న ప్రయివేటు ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారి చూసి చూడనట్లుగా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోందని, రాజాపేట మండలంలో ఏనాడు ప్రయివేటు ఆసుపత్రులను సందర్శిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఇప్పటికైనా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి రాజపేట మండల కేంద్రం లో ప్రైవేట్ ఆస్పత్రులను నిరంతరం తనిఖీలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పీహెచ్సీలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కటికల రామచంద్రం, జానీ, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పోరాటాన్ని అణిచివేయాలని చూస్తే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తాం.

వెలిశాల క్రిష్ణమాచారి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, మార్చ్ 29,(పద్మక్రాంతి ప్రతినిధి ):** కౌటాల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో నిన్న జరిగిన ఆశాల చలో హైదరాబాద్ సందర్భంగా ఆశా , సిఐటియు నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారీ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిక్స్ వేతనం, రూ 18000లు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అర్ధరాత్రి వేళ ఆశ వర్కర్లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు ఉధృతంగా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశాలు మోగ్రా అర్చన పెంటక్క తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో ఇ-కిడ్జ మరియు ఇ-ఛాంప్స్ స్నాతకోత్సవం...



**పద్మక్రాంతి, మార్చి 29,( కల్వకుర్తి ప్రతినిధి ):** హస్తినాపురంలోని నారాయణ పాఠశాల ఇ-కిడ్జ్ (ప్రీ ప్రైమరీ) మరియు ఇ-ఛాంప్స్ (ప్రైమరీ) విద్యార్థుల స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వర్ధమాన విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో ఇ-కిడ్జ్ నుండి ఇ-ఛాంప్స్ ( ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీ ) మరియు ఇ - ఛాంప్స్ నుండి ఒలంపియాడ్ ( ప్రైమరీ నుండి హై స్కూల్ ) విభాగానికి కీలకమైన దశను పూర్తి చేయడంతో, ఈ కార్యక్రమం వారి జీవితాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ ఆనందకరమైన కార్యక్రమానికి జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవి ప్రసాద్, ఆర్&డి హెడ్ మీనా మరియు మహేశ్వరి , ప్రిన్సిపాల్స్ లక్ష్మీ శారద, అనిల్, ఇ-కిడ్జ్ కోఆర్డినేటర్ శిరీష, ఇ-ఛాంప్స్ కోఆర్డినేటర్ గాయత్రి, ఏఓ రాజేష్ మరియు కరుణాకర్తో పాటు పలువురు విశిష్ట అతిథులు హాజరై వేడుకలను మరింత శోభాయమానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి.వి.ఎల్. శారద హృదయపూర్వక స్వాగతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆమె ప్రాథమిక విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులలో సంపూర్ణ వికాసాన్ని పెంపొందించడానికి పాఠశాల యొక్క నిబద్ధతను నొక్కి చెప్పారు. ఈ చిరస్మరణీయమైన సందర్భాన్ని వీక్షించడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి.వి.ఎల్. శారద హృదయపూర్వక స్వాగతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆమె ప్రాథమిక విద్య యొక్క ప్రాముఖ్యతను, విద్యార్థులలో సంపూర్ణ అభివృద్ధిని పెంపొందించడానికి పాఠశాల యొక్క నిబద్ధతను నొక్కి చెప్పారు. చక్కని టోపీలు, గౌన్లు ధరించిన చిన్ని పట్టభద్రులు ఆత్మవిశ్వాసంతో వేదికపైకి నడిచి, చప్పట్లు, కేరింతల మధ్య తమ సర్టిఫికెట్లను అందుకున్నారు. ఆ చిన్నారులు ఉత్సాహంతో, గర్వంతో స్నాతకోత్సవ ప్రమాణం చేసిన దృశ్యం హృదయానికి హత్తుకునేలా ఉంది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి . విద్యార్థులు తమ విద్యా సంవత్సరంలో నేర్చుకున్న విషయాలు, సృజనాత్మకత మరియు అలవడిన విలువలను ప్రతిబింబించేలా ఉపన్యాసాలు ఇచ్చారు. వారు తమ విద్యా ప్రయాణంలో ముందుకు సాగుతున్నప్పుడు నిజాయితీ, జిజ్ఞాస, మరియు నిరంతర అభ్యాసం వంటి విలువలను నిలబెట్టుకుంటామని , తమను ఈ స్థాయి కి చేరుకోవడానికి కృషి చేసిన తమ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మరియు పాఠశాల సిబ్బందికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి మాటలు అమాయకత్వం, నిజాయితీ, సభికుల హృదయాలను కదిలించాయి. విద్యావిషయక ప్రతిభ, పాఠ్యేతర విజయాలు, మరియు సర్వతోముఖాభివృద్ధిలో రాణించిన విద్యార్థులకు ప్రత్యేక పురస్కారాలు అందించారు.

